**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.01-02-2022.**

# పి.ఆర్.సి. సాధన కమిటీ వారు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి ఎటువంటి అనుమతి లేదు

1. పి.ఆర్.సి. సాధన కమిటీ మెంబర్స్ ది.03.02.2022వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు బి.ఆర్.టి.ఎస్. రోడ్‌లో చలో విజయవాడ (5000)ల మంది ఉద్యోగులతో పిలుపును ఇచ్చినారు. మాకు పోలీస్ పర్మీషన్ కోసం ధరఖాస్తు ఇచ్చారు.

2. అయితే మేము చలో విజయవాడ కార్యక్రమానికి అనుమతి నిరాకరించడం జరిగింది.

3. ఎందువలన అంటే మీ అందరికి తెలుసు ప్రస్తుతం మనం తీవ్రంగా మారిన కోవిడ్ పేండమిక్ 3వ వేవ్ స్టేజ్‌లో ఉన్నాము. మన రాష్ట్రంలో ముఖ్యంగా విజయవాడ నగరంలో పెద్ద సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయి.

4. ప్రస్తుతం అమలులో ఉన్న సెంట్రల్ గవర్నమెంట్ మరియు స్టేట్ గవర్నమెంట్ ఉత్తర్వులు మరియు గైడ్‌లైన్స్ ప్రకారము అవుట్ డోర్ లొకేషన్‌లలో మాగ్జిమం 200 మందికి మించ రాదు మరియు ఇండోర్‌లో లొకేషన్‌లలో 100 మందికి మించరాదు.

5. అంతే కాకుండా ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం ఐదు వేల మంది కంటే ఎక్కువ సంఖ్యలో ఉద్యోగస్తులు ఈ కార్యక్రమానికి తరలి వస్తారు అన్న అంచనా ఉన్నాయి.

6. ఈ నేపథ్యంలో ఈ కోవిడ్ వైరస్ మరింత విజృంభించే అవకాశం ఉన్నది. ఉద్యోగస్తులు తిరిగి ఇంటికి వెళ్ళినప్పుడు వాళ్ళ కుటుంబ సభ్యులకు కూడా ఇన్‌ఫెక్ట్ అయ్యే ప్రమాధం ఉన్నది.

7 అంతే కాకుండా ఇటువంటి భారీ సమూహం ఉన్నపుడు ఉద్యోగస్తులతో సంబంధంలేని బయటి వ్యక్తులు మరియు ఉద్యోగస్తులతో సంబంధంలేని కొంత మంది అసాంఘిక శక్తులు చొరబడి శాంతి భద్రతలకు విఘాతం కల్గించే అవకాశం ఉన్నది.

8. అంతే కాకుండా మన విజయవాడ నగరంలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు 144 సి.ఆర్.సి.పి. ప్రొసీడింగ్స్ కూడా అమలులో ఉన్నాయి. దీని ప్రకారం 5 మంది కంటే ఎక్కువ ఒక చోట ఉండకూడదు.

9. ఇటువంటి పరిస్థితులలో ఈ చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించడం చట్ట పరంగానే కాకుండా ఎంప్లాయి కాండాక్ట్ రూల్స్‌కు కూడా విరుద్దము.

10. పై కారణాల దృష్ట్యా పి.ఆర్.సి. సాధన సమితి వారు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి అనుమతి నిరాకరించడమైనది. కావున ఉద్యోగస్తులు ఎవరూ ఈ కార్యాక్రమంలో పాల్గొనడానికి బి.ఆర్.టి.ఎస్. రోడ్డు ప్రాంతానికి గాని, విజయవాడ నగరానికి గాని రావద్దని మనవి చేస్తున్నాము.

--x--